మహిళా సమాఖ్య భూ కొను'గోల్‌మాల్'

దళారుల జోక్యంతో దారిమళ్లిన రూ.1.50 కోట్లు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

జనగామ జిల్లా మహిళా సమాఖ్య జిల్లా కార్యాలయం కోసం కొనుగోలు చేసిన భూమి వ్యవహారంలో నిధులు భారీగా చేతులు మారినట్టు తెలిసింది. వ్యవసాయానికి పనికిరాని భూమిని రూ.2.35 కోట్లతో కొనుగోలు చేయడంపై ఆరోపణలు వస్తున్నాయి. పట్టణ పేదరిక నిర్మూలన పథకం(ఎస్‌ఈఆర్‌పీ) నుంచి ఇచ్చే సామాజిక అభివృద్ధి నిధులు (సోషల్ డెవలప్‌మెంట్ ఫండ్) తోపాటు ధాన్యం కొనుగోలు ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే 10 శాతం తదితర నిధులను భూ దందాకు వినియోగించినట్టు సమాచారం. వాస్తవంగా ఈ నిధులను గ్రామ సమాఖ్య సభ్యులకు, మండల సమాఖ్య సభ్యుల ఆర్థికాభివృద్ధికి వినియోగించాల్సి ఉంది. ఇందుకు భిన్నంగా సమావేశం లో చర్చ పెట్టకుండా, ఎలాంటి తీర్మానమూ చేయకుండా నిర్ణయం తీసుకోవడం వెనుక సమాఖ్య బాధ్యులతోపాటు డీపీఎం, పలువురు దళారుల ప్రమేయం ఉందని ప్రచారం జరుగుతోంది.

జనగామ మండలం వెంకిర్యాల గ్రామంలో నాలుగెకరాల భూమిని జనగామ జిల్లా మహిళా సమాఖ్య భవనం కోసం కొనుగోలు చేశారు. ఈ భూ కొనుగోలులో రూ.1.50 కోట్లు పక్కదారి పట్టాయని

ఆడిట్‌లో బహిర్గతం.. అధికారుల పాత్ర

ఆరోపిస్తూ పలువురు మహిళా సమాఖ్య సభ్యులు జనగామ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారం తాజాగా ఆడిట్‌లో వెలుగు చూసింది. ఎలాంటి తీర్మానం చేయకుండానే భూ కొనుగోలు చేసినట్టు తేలడంతో దీనిపై ఆడిటర్లు రూపొందించిన నివేదికను ఉన్నతాధికారులకు పంపుతున్నట్టు సమాచారం. ఎకరానికి రూ.58.75 లక్షల ధరతో నాలుగెకరాలను కొనుగోలు చేశారు. ఎందుకు పనికిరాని బీడు భూమిని ఇంత భారీ ధరకు కొనుగోలు చేయడంపై విమర్శలు వెల్లువెత్తాయి. కాగా, ఈ భూమి కొనుగోలులో సమాఖ్య సభ్యుల అనుమతి తీసుకోకపోవడంతో పాటు, సమాఖ్యలో తీర్మానం చేయకుండానే నిర్ణయం తీసుకొని భూమిని కొనుగోలు చేశారనే ఆరోపణలున్నాయి. ఈ

- జనగామ కలెక్టర్‌కు సభ్యుల ఫిర్యాదు

వ్యవహారంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు, కార్యదర్శి, కోశాధికారితోపాటు డీపీఎం, మరో ఉన్నతాధికారి వ్యవహారశైలిపై పలువురు సందేహాలు వ్యక్తం చేశారు.

భూదందాపై కలెక్టర్‌కు ఫిర్యాదు

'జనగామ చాకలి ఐలమ్మ జిల్లా మహిళా సమాఖ్య' భూమి అక్రమ కొనుగోలులో జరిగిన అవకతవకలపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషాకు ఫిర్యాదు చేశారు. వెంకిర్యాల గ్రామంలో సర్వేనెంబర్ 233/సి1/1/12/2, 233/సి1/2/2లోని నాలుగు ఎకరాల బీడు భూమిని కేవలం మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, కోశాధికారి, డీపీఎం సమ్మక్కతో కలిసి ఎవరికీ చెప్పకుండా సమావేశ తీర్మానం లేకుండానే నియమనిబంధనలకు విరుద్ధంగా కొనుగోలు చేసినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామ సంఘాలు, మండల సమాఖ్యల సభ్యుల వాటాధనం, జెండర్ నిధితోపాటు గ్రామస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ ద్వారా వచ్చిన ఆదాయంలో 10 శాతం వాటా రూపంలో వచ్చిన నిధులు జిల్లా సమాఖ్యలో నిల్వ ఉంటాయి. గ్రామ, మండలస్థాయి సమాఖ్య సభ్యులకు సొంతం కోసం ఉంచిన నిధులను సైతం భూ కొనుగోలుకు అక్రమంగా వినియోగించారని ఆరోపించారు. ఈ అక్రమ భూ వ్యవహారంపై విచారణ చేయించి బాధ్యులపై చర్యలు తీసుకొని దారి మళ్లిన నిధులను రికవరీ చేయాలని సభ్యులు తమ ఫిర్యాదులో కలెక్టర్‌ను కోరారు. అంతేకాదు, ఈ భూ దందాలో అధికారుల పాత్ర ఉన్నట్టు ఆరోపణలున్నాయి. నియమ, నిబంధనల ప్రకారం జిల్లా మహిళా సమాఖ్య సమావేశంలో నిర్ణయం తీసుకోవాల్సి ఉండగా, ఇందుకు భిన్నంగా నిర్ణయం తీసుకొని బీడు భూమికి అధిక ధరను చెల్లించి నాలుగెకరాల భూమిని కొనుగోలు చేయడం విమర్శలకు తావిచ్చింది. కాగా, ఈ భూదందా వ్యవహారంపై వివరణ కోరడానికి, ఇందులో ఎవరెవరి పాత్ర ఉందో తెలుసుకోవడానికి 'నవతెలంగాణ' జనగామ డీఆర్‌డీఓ వసంతను గురువారం సాయంత్రం కలిసేందుకు ప్రయత్నించగా, స్పందించలేదు.

రైతుల కోసం జైలుకెళ్లడానికి సిద్ధం

హామీలు విస్మరించిన కాంగ్రెస్‌పై ఎన్ని కేసులు పెట్టాలి

- గుజరాత్‌లో మాదిరి పత్తి ధర ఇక్కడెందుకు ఇవ్వరు?
- వరికి బోనస్ ఇవ్వకుంటే కల్లాల దగ్గరికెళ్లి నిలదీస్తాం
- కాంగ్రెస్ మోసాలను మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రచారం చేయాలి : మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఆదిలాబాద్‌లో 'రైతుల కోసం-రామన్నల పోరుబాట' సభ



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి



"కాంగ్రెస్ ప్రభుత్వ హామీలపై నిలదీస్తే కేసులు పెడుతున్నారు.. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అన్నీ చేస్తామని అనేక హామీలు ఇచ్చి రైతులు, ప్రజలను మోసం చేశారు.. ఇలా చేసిన కాంగ్రెస్ నాయకులపై ఎన్ని కేసులు పెట్టాలి..? రైతులు, ప్రజల తరపున పోరాడుతాం.. వారి కోసం జైలుకెళ్లేందుకైనా సిద్ధంగా ఉన్నా" అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను గ్రహిస్తున్న ప్రజలు.. తిరగబడి ఆ పార్టీ నాయకులను ఉరికించి కొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని అన్నారు. ఆదిలాబాద్‌లో గురువారం నిర్వహించిన "రైతుల కోసం- రామన్నల పోరుబాట" బహిరంగ సభకు మాజీ మంత్రి, పార్టీ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న అధ్యక్షత వహించగా.. కేటీఆర్ ప్రసంగించారు. ఇక్కడ కాంగ్రెస్ చేస్తున్న మోసాలను మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రచారం చేయాలన్నారు.

ఆదిలాబాద్‌లో కాంగ్రెస్ కట్టించిన ఇండ్లనే కూలగొడుతున్నారని, ఇదేంటని ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు, పేదలపై కేసులు పెడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రాహుల్ గాంధీ అదానీని చోర్ అంటే.. ఇక్కడ ఆ పార్టీ సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం దోస్త్ అంటున్నారని.. ఈ విషయంపై రాహుల్‌గాంధీ ఎందుకు అడగటం లేదని ప్రశ్నించారు.

బీజేపీలో మోసగాళ్లు ఉన్నారన్నారు. గుజరాత్‌లో పత్తి క్వింటాల్‌కు రూ.8800 ధర ఇవ్వగా.. అంతకంటే మేలు రకం పత్తి పండించే తెలంగాణలో మాత్రం క్వింటాల్‌కు రూ.7521 ఇస్తున్నారని, ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. ఆదిలాబాద్‌లో సిమెంట్ పరిశ్రమను తెరిపిస్తామని ఆ పార్టీ ప్రజాప్రతినిధులు హామీలిచ్చి విస్మరించారని విమర్శించారు. మోడీ చెప్పిన రూ.15లక్షలు, రేవంత్‌రెడ్డి చెప్పిన రూ.15వేలు రాలేదన్నారు. వరి పంటకు రూ.500 బోనస్ మాట వట్టి బోగస్‌గా మారిందని.. బోనస్ ఇవ్వకుంటే కల్లాల వద్దకు వెళ్లి ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. పోలీసులు, న్యాయం ధర్మం ప్రకారం వ్యవహరించాలని సూచించారు. లేదంటే రాబోయేది తమ ప్రభుత్వమేనని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఆదిలాబాద్ పోరుబాట చూపిందని, రుణమాఫీ, రైతు భరోసాపై విస్తృతంగా పోరాటాలు చేస్తామని చెప్పారు.

మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ.. హామీలు అమలు చేస్తామని దేవుళ్ల మీద ప్రమాణాలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి మాట తప్పారని విమర్శించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు అనిల్‌జాదవ్, కోవ లక్ష్మి, కల్వకుంట్ల సంజ య్, పాడి కౌశిక్‌రెడ్డి, ము న్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్, ప్రభుత్వ మాజీ విప్ బాల్క సుమన్, మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, మాజీ జెడ్పీ చైర్మెన్లు రాథోడ్ జనార్ధన్, లోలం శ్యాంసుందర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ క్లాసిఫైడ్స్

SAREES

మా వద్ద కంచి, ఆరణి, ధర్మవరం, ఉప్పాడ, వెంకటగిరి, గద్వాల్, పోచంపల్లి, నారాయణ పేట్ అన్ని రకముల పట్టు చీరలు, బెనారస్, కలకత్తా, సూరత్, ఫ్యాన్సీ చీరలు హోల్‌సేల్‌గా లభించును. మియాపూర్, అల్విన్ కాలనీ, హైదరాబాద్. Ph: 7396099834

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "నవతెలంగాణ" పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు (ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్) చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరించాలి

- సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి గురువారం ఆయన లేఖ రాశారు. 12 విశ్వవిద్యాలయాల్లో కాంట్రాక్టు అధ్యాపకులు 25 ఏండ్ల నుంచి పనిచేస్తున్నారని తెలిపారు. విశ్వవిద్యాలయాల్లో చదివే విద్యార్థులకు బోధిస్తున్నారని పేర్కొన్నారు. వర్సిటీలకు న్యాక్ ఏ+ తదితర గ్రేడ్ తీసుకురావడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని వివరించారు. వర్సిటీ పరిపాలన పదవుల్లో కీలక భూమిక నిర్వహిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో 12 వర్సిటీల్లో 1,445 మంది కాంట్రాక్టు అధ్యాపకులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. వారికి క్రమబద్ధీకరణ అయ్యేందుకు అన్ని అర్హతలూ ఉన్నాయని వివరించారు. ప్రభుత్వ పరిధిలోనే వేతనాలను చెల్లిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కాలేజీల్లో కాంట్రాక్టు అధ్యాపకులను ఏ విధంగా క్రమబద్ధీకరణ చేశారో, విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను కూడా అదే పద్ధతిలో రెగ్యులరైజ్ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వారికి యూజీసీ ఏడో వేతన సిఫారసుల ప్రకారం మూలవేతనం, డీఏ, హెచ్ఆర్ఏతోపాటు మూడు శాతం ఇంక్రిమెంట్ చెల్లించాలని కోరారు.

సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దీపావళి బోనస్‌గా పిలవబడే పీఎల్ఆర్ఎస్(ప్రొడక్షన్ లింక్డ్ రివార్డ్ స్కీమ్) బోనస్ రూ.358 కోట్లను సింగరేణి కార్మికుల ఖాతాల్లో శుక్రవారం జమచేయనున్నట్టు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. దానికి సంబంధించిన నిధులను వెంటనే విడుదల చేయాలని సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్‌ను ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో సింగరేణిపై సమీక్ష నిర్వహించారు. గతేడాది చెల్లించిన దీపావళి బోనస్ కన్నా ఇది రూ.50 కోట్లు అధికం కావడం విశేషమని చెప్పారు. శుక్రవారం మధ్యాహ్నం కల్లా దీపావళి బోనస్‌ను కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని అధికారులను ఆదేశించారు. దీపావళి బోనస్ కింద ఒక్కో కార్మికుడు రూ.93,750 అందుకోనున్నారనీ, దాదాపు 40,000 మంది కార్మికులకు వర్తిస్తుందని తెలిపారు. బోనస్ డబ్బులను దుబారా చేయకుండా ప్రభుత్వ పొదుపు సంస్థల్లో దాచుకోవాలనీ, కుటుంబ అవసరాలకు అనుగుణంగా జాగ్రత్తగా వెచ్చించాలని కార్మికులకు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ విజ్ఞప్తి చేశారు.

దీపావళి బోనస్‌తో కలిపి కార్మికులకు రూ.1250 కోట్ల చెల్లింపులు

ఇటీవలే సింగరేణి ఉద్యోగులందరికీ 33 శాతం లాభాల వాటా కింద రూ.796 కోట్లను కంపెనీ పంపిణీ చేసిన విషయం తెలిసిందే. ఒక్కొక్క కార్మికుడికి సగటున రూ. లక్షా 90 వేలు అందాయి. అలాగే ఔట్ సోర్సింగ్ సిబ్బందికి రూ.5 వేల చొప్పున చెల్లించారు. అలాగే పండుగ అడ్వాన్స్ కింద ఒక్కో కార్మికునికి రూ. 25 వేల చొప్పున మరో రూ. 90 కోట్లను చెల్లించింది. ఇప్పుడు దీపావళి బోనస్ కింద ఒక్కొక్కరికి సగటున రూ.93,450 లభిస్తాయి. మొత్తమ్మీద ఈ నెల రోజుల వ్యవధిలో దీపావళి బోనస్, లాభాల వాటా, పండుగ అడ్వాన్స్ కింద రూ.1250 కోట్లను కంపెనీ చెల్లించింది. ఈ విధంగా సగటున సింగరేణి ఉద్యోగులు ఈ నెల రోజుల కాలంలో ఒక్కొక్కరు సుమారు రూ. మూడు లక్షల వరకు అందుకున్నారు.

కాళేశ్వరం ఆలోచన అప్పటి సీఎందే

- సమీక్షకు పిలిచేవరకు మాకు తెలియదు
- ఉన్నతస్థాయి కమిటీ ఆదేశాలతోనే డీపీఆర్ మార్పులు
- క్రాస్ ఎగ్జామినేషన్‌లో ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లుపై కమిషన్ ఆగ్రహం

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టు ఆలోచన అప్పటి సీఎందేనని, ఉన్నతస్థాయి సమీక్షకు పిలిచేవరకు మాకూ ఎలాంటి సమాచారం తెలియదని మాజీ ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు వ్యాఖ్యానించారు. 2016లో సీఎం ఆదేశాలతో నిర్ణయం జరిగిందని చెప్పారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు రిటైరైన ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు హాజరై విచారణ కమిషన్ అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం చెప్పారు. కమిషన్ చైర్మెన్ జస్టిస్ పీసీ ఘోష్ వారిని విచారించారు. ఆనకట్టల నిర్మాణం, నాణ్యత, నిబంధనలు, నిర్వహణకు సంబంధించి రెండో రోజూ సాగిన క్రాస్ ఎగ్జామినేషన్ సందర్భంగా చైర్మెన్ అడిగిన పలు ప్రశ్నలకు మాజీ ఈఎన్సీ సమాధానమిచ్చారు. గతంలోనూ వెంకటేశ్వర్లును జస్టిస్ ఘోష్ విచారించిన సంగతి తెలిసిందే. గురువారం మరోసారి క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. కాగా ఆయనపై కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. నిజాలు, ఫైళ్ల ఆధారంగా సమాధానాలు చెప్పాలంటూ వ్యాఖ్యానించింది. కమిషన్ ముందు నిరాధారమైన వ్యాఖ్యలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించింది.

కాళేశ్వరం డీపీఆర్‌పై నిర్ణయం ఎప్పుడు, ఎవరు తీసుకున్నారనీ, సీడబ్ల్యూసీ ఆమోదం తర్వాతే డీపీఆర్ మార్పులు జరిగాయా? అని కమిషన్ అడిగింది. దానికి వెంకటేశ్వర్లు అవునని సమాధానమివ్వగా, మార్పులు ఎవరు చేశారని జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. ఉన్నతస్థాయి కమిటీ ఆదేశాలతో మార్పులు జరిగినట్టు వివరించారు. మూడు ఆనకట్టల నిర్మాణ స్థలాన్ని వ్యాప్కోస్ సూచించిందని చెప్పారు. ప్రభుత్వం, అధికారుల ప్రమేయం లేకుండానే వ్యాప్కోస్ ఎలా సూచిస్తుందని కమిషన్ ప్రశ్నించడం గమనార్హం. ఇందుకు ఈఎన్సీ సమాధానం చెప్పలేక నీళ్లు నమిలారు. పొంతనలేని సమాధానాల నేపథ్యంలో వెంకటేశ్వర్లుపై విచారణ కమిషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇదిలావుండగా తొలిరోజు నీటిపారుదల శాఖ ఆపరేషన్, మెయింటెనెన్స్ ఈఎన్సీ బి నాగేంద్రరావును కమిషన్ విచారించింది. ఏడో బ్లాక్‌లో లీకేజీలను నిర్మాణ సంస్థ గుర్తించింది కదా, కాంట్రాక్టర్లు, రామగుండం ఈఎన్సీ మధ్య ఉత్తరప్రత్యుత్తరాలు కొనసాగాయనీ, ఆ సమాచారం ఓఅండ్ఎంకు చెప్పలేదని వ్యాఖ్యానించారు.

బ్యారేజీల లోపలిభాగంలో నీటిని తొలగిస్తేనే నిర్వహణ పనులు చేయడానికి వీలుంటుందనే విషయాన్ని బ్యారేజీల బాధ్యులకు ఎందుకు చెప్పలేదనీ కమిషన్ నాగేంద్రరావును ప్రశ్నించింది. వీడియో కాన్ఫరెన్స్‌లో నోటిమాటగా చెప్పానని ఈఎన్సీ బదులివ్వగా, లిఖితపూర్వకంగా సమాచారం పంపాలి కదా అని కమిషన్ పేర్కొంది. నాగేంద్రరావును దాదాపు మూడు గంటలపాటు వందకుపైగా ప్రశ్నలను సంధించింది. మేడిగడ్డ బ్యారేజీ పూర్తికా కుండానే ధృవీకరణ పత్రం ఇచ్చేశారని కమిషన్‌కు ఈఎన్సీ వివరించారు. బ్యారేజీ దెబ్బతినడానికి ఎగువ, దిగువ ప్రాంతాల్లో ర్యాప్ట్ కింద ఇసుక కదలడం కారణం కావొచ్చా అని కమిషన్ ప్రశ్నించగా, ఈఎన్సీ అవునంటూ సమాధానం చెప్పారు.

తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘ కార్యాలయము ఆర్మూర్ జిల్లా నిజామాబాద్

ఎల్ఆర్.నెం.ఎ1/2714/వేలం ప్రకటన/వెజ్ మార్కెట్/2024 తేది: 24-10-2024

పత్రిక ప్రకటన

ఇందుములముగా ఆర్మూర్ పట్టణ మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు మరియు వీది విక్రయదారులకు తెలియజేయునది ఏమనగా, ఆర్మూర్ పట్టణములోని వంక్ రోడ్డులో గల అంగడీ బజార్‌లో నూతనముగా నిర్మించబడిన కూరగాయల మార్కెట్ లోని దుఖాణ సముదాయాలు వేలం వేయుటకు నిర్ణయించడము జరిగినది. ఇట్టి వేలంలో పాల్గొనదలచిన వారు రూ.20,000/- (అక్షరాల ఇరవై వేయిలు) డి.డి రూపములో కమీషనర్, పురపాలక సంఘం, ఆర్మూర్ గారి పేరున డి.డి.తీసి తేది: 29-10-2024 సాయంత్రం 5 గంటలలోగ కార్యాలయంలో సమర్పించగలరు. ఇట్టి రూపాయలు నాన్-రీఫండెబుల్ డిపాజిట్ కింద పరిగణించి తిరిగి చెల్లించడం జరగదు. మరియు తేది: 30-10-2024 రోజున ఉదయం: 11.30 గం॥కు మున్సిపల్ కార్యాలయములో వేలం నిర్వహించబడును మిగిత వివరాలకు పురపాలక సంఘ కార్యాలయము యందు రెవెన్యు విభాగములో పని వేళలో సంప్రదించగలరు.

నియమ నిబంధనలు:

1. వేలములో పాల్గొనువారు మరియు వారి యొక్క కుటుంబసబ్యులు పురపాలక సంఘమునకు ఎలాంటి పన్నులు రుసుములు బకాయి ఉండరాదు. 2. వేలంలో పాల్గొనదలచిన వారు దరఖాస్తు తో పాటు రూ.20,000/- డి.డిని (నాన్-రీఫండెబుల్ డిపాజిట్) తేది: 29-10-2024 సాయంత్రం 5 గంటల లోపు కార్యాలయంలో సమర్పించాలి. 3. డిపాజిట్ రాయడు మాత్రమే వేలములో పాల్గొనవలెను అధ్రాక్షేవన్ చేయుట మరియు ఏకాంతపు పాల్గొనరాదు. 4. కాంట్రాక్టు దారులు రూ.100/-ల స్టాంపు కాగితము పై అగ్రిమెంట్ ప్రాసి వేలం పాట ముగిసిన (7) రోజులలోపు ఇవ్వవలయును. 5. వేలం పాటలో పాల్గొని వెళము పొందిన వారు మూడు నెలల అద్దె అడ్వాన్స్ డి.డి రూపంలో చెల్లించవలెను. 6. వేలం పొందిన వ్యక్తి ప్రతి నెల బదవ తేదీ లోపు అద్దె చెల్లించవలెను. 7. మూడు నెలల అద్దె చెల్లించని యెడల అట్టి దుకాణాదారుని యొక్క అగ్రిమెంట్ రద్దు చేసి మళ్ళీ వేలము వేయబడును. 8. నిర్ణయించిన రేటు ప్రకారముగా సరియైన పాటగాని మరియు టెండరు కానీ రానిచో వేలం రద్దు పరచి తిరిగి వేలం నిర్వహించు అధికారం,దుకాణాలను కేటాయించే అధికారం పురపాలక కమీషనర్‌కే ఉండును.

సం/-కమీషనర్, పురపాలక సంఘం, ఆర్మూర్

DIPR R.O.No.5786-PP/CL/ADVT/1/2024-25, Dt:24.10.2024

MANAPPURAM HOME FINANCE LTD.

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా తెలిసినది

CIN : U65923K12010PIC039179, యూనిట్ 301-315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి తూర్పు, ముంబయి-400093.

డిమాండ్ నోటీసు

ఏప్రైత్, మణప్పురం హెమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, మా రిజిష్టర్డ ఆఫీసు: 4/470ఏ (పాతది) దబ్బు/ 368ఏ (కొత్తది), మణప్పురం హౌస్, వలపాడ్, త్రిస్సూర్, కేరళ-680567 కలిగియుండి మరియు ఇండియాలోని వివిధ ప్రదేశాలలో శాఖలు (ఇకపై "MAHOFIN"గా పేర్కొనబడును) అనేది కంపెనీల చట్టం, 1956 క్రింద నమోదైన కంపెనీ మరియు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఇకపైచట్టంగా సూచిస్తారు)లోని సెక్షన్ 2యొక్క ఉప-సెక్షన్ (1) యొక్క క్లాజు(4) అర్థంలోపు ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్‌గా నోటిఫికేషన్ నెం.ఎస్.ఓ 3466 (ఇ) తేదీ 18 డిసెంబర్, 2015తో చదవగల భారత ప్రభుత్వం, ఆర్థిక సేవల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ, నిర్మాణం మరియు /లేదా నివాసయోగ్యపిట్ల కొనుగోలు కోసం అడ్వాన్సింగ్ లోన్‌ల వ్యాపారాన్ని కొనసాగించడం మరియు దిగువ కాలమ్ నెం.2లో పేర్కొన్న విధంగా రుణగ్రహీత /సహ-రుణగ్రహీతలు పేర్కొన్న చార్జ్ MAHOFIN నుండి రుణం పొందింది మరియు అయితే సర్వేసి చట్టం కింద రుణదాత, మరియు పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(2) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించండం ద్వారా సెక్యూరిటి ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 2లో చదవగల, దిగువ పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలను నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు తదుపరి వడ్డీతో నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు జారీచేయబడినది కానీ వివిధ కారణాల వల్ల వారిలో కొందరికి నోటీసులు అందజేయబడలేదు. దానితో పాటుక్రింద పేర్కొనబడిన రుణగ్రహీతల సమాచారం ప్రయోజనాల కోసం, ఈ పబ్లిక్ నోటీసు ద్వారా సదరు రుణగ్రహీతలకు తెలియజేయబడుతోంది.

క్ర. సం	రుణ గ్రహీత/సహ-రుణగ్రహీత పేరు/ లాన్/ బ్రాంచ్	క్రియేట్‌చేసిన ఇంట్రస్టుకు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ	ఎన్‌పిఏ తేది	నోటీసు పంపిన తేదీ & బాకీపడిన మొత్తం
1	తాళ్లపెల్లి పద్మ, తాళ్లపెల్లి శ్రవణ్/ MHL01090016016/ కరీంనగర్	ద్వారకా నగర్, గోదావరిఖని టౌన్, రామగుండం మండలం, పెద్దపల్లి జిల్లా, పి.ఓ.గోదావరి ఖని, కరీంనగర్, తెలంగాణ, పిన్: 505209 లోని 266 చ.గ.ల విస్తీర్ణపు ఇంటి నెం.17-3-351 మొత్తం భాగం	12-09-2024	16-09-2024 & Rs.741715/-
2	తస్లీమ్ సుల్తానా మహ్మద్, మహ్మద్ గౌస్ పాషా/MLAP0072000497/వరంగల్	గుర్జ సింగారం జి.పి, కుమార్‌పల్లి (గ్రా), హనుమకొండ మండలం, క్రైస్ చర్చ్ దగ్గర, జిల్లా-వరంగల్, పి.ఓ. పెగడపల్లి బి.ఓ., వరంగల్, తెలంగాణ, పిన్: 506015 లోగల సర్వే నెం.177లోని ఇ.నెం.54-1-159 (పార్ట్), జి.పి.ఇ.నెం.2-48 (పాతది) కలిగిన 80.00చ.గ.ల లేదా 66.88 చ.మీ.ల విస్తీర్ణం మొత్తం	13-09-2024	18-09-2024 & Rs.633720/-
3	జంగం బ్రాహ్మణి, జంగం అంజయ్య/ MLAP0109007473/ కరీంనగర్	లక్ష్మీపూర్ గ్రామం & మానకొండూర్ మండల్, జిల్లా- కరీంనగర్, బస్ స్టాప్ దగ్గర, పి.ఓ.ఊటూర్, కరీంనగర్, తెలంగాణ, పిన్: 505505 లోని 606.00 చ.గ.ల లేదా 209.4 చ.మీ.ల విస్తీర్ణపు ఇ.నెం.2-34.	14-09-2024	18-09-2024 & Rs.491042/-

కాబట్టి పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలకు నోటీసు ఇవ్వబడింది, ఇది ప్రచురించబడిన 60 రోజులలోపు సంబంధిత రుణగ్రహీత / సహ-రుణగ్రహీతకు ఎదురుగా పేర్కొన్న ఇక్కడ చూపిన మొత్తం బకాయిమొత్తాన్ని చెల్లించవలసిందిగా వారికి పిలుపునిచ్చింది. నోటీసు. సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత తదుపరి వడ్డీతో పాటు మొత్తం బకాయి మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైతే, పైన వివరించిన విధంగా ఎన్‌ఫోర్స్‌మెంట్‌ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ కోసం 13(4)ని తీసుకోవలసి ఉంటుంది. చట్టం మరియు ఇక్కడ రూపొందించిన నియమాల క్రింద సూచించబడిన ఇతర పద్ధతులలో నోటీసు సేవ కోసం తీసుకోబడింది. పబ్లిక్ వేలం లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా బదిలీ కోసం నోటీసును ప్రచురించే తేదీకి ముందు ఏ సమయంలోనైనా MAHOFIN ద్వారా అయ్యే ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు చెల్లించాల్సిన మొత్తం మొత్తాన్ని చెల్లించిన తర్వాత పేర్కొన్న తనఖా రీడీమ్ చేయబడుతుందని మీరు గమనించాలి, విక్రయం, సర్ఫేసి చట్టంలోని సెక్షన్13(8)లో వివరించబడింది.

సర్ఫేసి చట్టంలోని సెక్షన్-13(13) ప్రకారం, మీరు సెక్యూర్డు ఆస్తులను అమ్మకం, లీజు లేదా మరే ఇతర పద్ధతిలో అయినా బదిలీ చేయకుండా మరియు/లేదా వ్యవహరించకుండా నిరోధించబడ్డారని గమనించగలరు.

తేది: 25-10-2024, ప్రదేశం: తెలంగాణ సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్